తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం
సూర్యాపేట
యాద్రాద్రి భువనగిరి
ఆదివారం
30 నవంబర్ 2025
పేజీలు : 8



# ఓ "ఓటరు" నీ టైం వచ్చింది..!




- ఓటు అనే ఆయుధాన్ని సిద్ధం చేయండి
- గ్రామ అభివృద్ధి ప్రతి ఓటర్ లక్ష్యం కావాలి
- ఓటరు చైతన్యమే అసలైన ప్రజాస్వామ్యం..!

**బోనకల్ ,నవంబర్ 29 (జనంసాక్షి):** ఓటు వేయడం అనేది ఓటరు యొక్క ప్రాథమిక బాధ్యత మరియు హక్కు. ఇది ప్రజాస్వామ్యంలో ఓటరు సాధికారతను సూచిస్తుంది. ప్రతి ఓటరు తమ నిర్ణయాత్మక శక్తిని ఉపయోగించు కోవడానికి ఇది సరైన సమయం. అంటే సరైన నాయకులను ఎంచుకోవడం ద్వారా దేశం యొక్క భవిష్యత్తును, మన గ్రామ భవిష్యత్తును నిర్ణయించడంలో ప్రతి ఒక్క ఓటు ఎంతో అమూల్యమైనది. అధికారం ఎవరికి ఇవ్వాలో సెలవు ఎవరికి ప్రకటించాలో మనం నిర్ణయించుకునే రోజు. ఓ ఐదు నిమిషాలు వరుసలో నిలబడటానికి బద్ధకిస్తే మన ప్రజా స్వామ్యం గాడి తప్పుతుంది, గ్రామ అభివృద్ధి కుంటుపడుతుంది. మనం ఓటు వేయకపోయినా ఎవరో ఒకరు గెలుస్తారు కానీ ఓటరుగా మనం ఓడిపోతాం కాబట్టి ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించు కోవాలి. రాజకీయాలంటే అసహ్యం అని కొందరు, అభ్యర్థుల పట్ల విముఖతతో కొందరు, పోలింగ్ కేంద్రాల వరకు వెళ్లలేక మరికొందరు అలా చెప్పుకుంటూ పోతే చాలామంది మిగతా 2లో

# పదవీకాలం వదిలి.. సర్పంచ్ బరిలోకి ఎస్ఐ



**కోదాడ, కోదాడ టౌన్ నవంబర్ 29 (జనంసాక్షి):** కోదాడ టౌన్ ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న పులి వెంకటేశ్వర్లు ఇంకా నాలుగు నెలల పదవీకాలం మిగిలి ఉండగానే స్వచ్ఛంద పదవీ విరమణ తీసుకోవడం సూర్యాపేట జిల్లా రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది.సమాచారం ప్రకారం సూర్యాపేట జిల్లా కోదాడ మండలం గుడిబండ గ్రామం నుంచి సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేయాలనే ఉద్దేశంతో ఆయన వీఆర్ఎస్ తీసుకున్నట్లు తెలుస్తోంది.పోలీస్ శాఖలో సుదీర్ఘ కాలంగా పనిచేసిన అనుభవాన్ని గ్రామ అభివృద్ధికి వినియోగించా లన్న సంకల్పంతో ఈ నిర్ణయం తీసుకున్నారని ఆయన సన్నిహితులు చెబుతున్నారు. ఎస్ఐ స్థాయి అధికారుడు రాజకీయ బరిలోకి దిగడం స్థానికంగా చర్చనీయాంశం కావడంతో పాటు,రానున్న పంచాయతీ రాజకీయాల్లో ప్రాధాన్యతను సంతరించుకుంది.

# బిఆర్ఎస్ పార్టీ నుండి సస్పెండ్



**మునగాల, నవంబర్ 29 (జనంసాక్షి):** బిఆర్ఎస్ పార్టీ కార్య కలాపాలకు వ్యతిరేకంగా పనిచేస్తున్న ఓ వ్యక్తిని సస్పెండ్ చేసినట్లు పార్టీ మండల అధ్యక్షుడు తొగరు రమేష్ శనివారం ఒక ప్రకటనలో తెలి పారు. స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా బిఆర్ఎస్ పార్టీకి వ్యతిరేకంగా పని చేస్తున్న కారణంగా పార్టీ క్రమశిక్షణలో భాగంగా గ్రామశాఖ తీర్మానం మేరకు మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు మాలోతు లక్యా నాయక్‌ను పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ విధమైన వ్యతిరేక కార్యకలాపా లకు ఎవ్వరు పాల్పడినా ఉపేక్షించేది లేదని ఆయన స్పష్టం చేశారు.



## ప్లాస్టిక్ రీసైకిల్ యూనిట్ ను సందర్శించిన ఎంజీయూ విద్యార్థులు

3



## లారీ డ్రైవర్ అప్రమత్తతతో తృటిలో తప్పిన ప్రమాదం

2

- ముున్సిపాలిటీకి ప్రథమ పౌరుడుగా నిర్వహించాల్సిన బాధ్యతలను మరచిన మున్సిపల్ కమిషనర్
- రోడ్ల పైన ఉన్న ఇసుక మట్టిని శుభ్రం చేయించని మున్సిపల్ కమిషనర్
- సర్కిల్లో కరెంటు లైట్లు ఏర్పాటు చేయని మున్సిపల్ కమిషనర్

## నామినేషన్లకు పరిమిత వ్యక్తులకే అనుమతి



**భూదాన్ పోచంపల్లి, నవంబర్ 30 (జనంసాక్షి):** మండల పరిధిలో జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్లను దృష్టిలో పెట్టుకుని అభ్యర్థులు రిటర్నింగ్ ఆఫీసర్‌ను కలిసి నామినేషన్ దాఖలు చేసే సమయంలో తమతోపాటు గరిష్టంగా ఇద్దరు మాత్రమే రావచ్చని పోలీస్ శాఖ స్పష్టం చేసిందని ఎస్ఐ భాస్కర్ రెడ్డి తెలిపారు. అంతకంటే ఎక్కువ మంది అనుమతిం చబడరని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.



## పొరపాట్లు లేకుండా విధులు నిర్వహించాలి

### ఎన్నికల సాధారణ పరిశీలకులు రవి నాయక్

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** గ్రామ పంచాయతీ ఎన్నికలలో ఎలాంటి పొరపాటులకు తావివ్వకుండా విధులు నిర్వర్తించాలని గ్రామపంచాయతీ ఎన్నికల సాధారణ పరిశీలకులు, ఐఏఎస్ అధికారి రవి నాయక్ అన్నారు.సూర్యాపేట జిల్లాకు సాధారణ పరిశీలకులుగా నియమితులైన ఆయన శనివారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, జిల్లా వ్యయ పరిశీలకులు హుస్సేన్ తో కలిసి గ్రామపంచాయతీ ఎన్నికలపై ఎఫ్ఎస్టి, ఎస్ఎస్టి, ఎక్స్పెండిచర్ బృందాలతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జనరల్ అబ్జర్వర్ రవి నాయక్ మాట్లాడుతూ ఎస్ఎస్టి, ఎఫ్ఎస్టి విధులు కేటాయించిన మిగతా 2లో

# రోడ్డు వేయాలని గ్రామస్తుల అందోళన

## గిరిజన గ్రామాలపై వివక్షత - గ్రామస్తుల ఆరోపణ

**కారేపల్లి, నవంబర్ 29 (జనంసాక్షి) :** కంకరతేలిన రహదారిపై నరకయాతన పడుతున్నామని ప్రజాప్రతినిధులు, అధికారులు పట్టించుకోవటం లేదని ఆరోపిస్తూ శనివారం రేగులగూడెం గ్రామపంచాయతీ ప్రజలు అందోళనకు దిగారు. 2006లో ప్రధానమంత్రి సడక్ యోజన క్రింద గేటుకారేపల్లి రైల్వే గేటు నుండి అనంతారం మీదిగా గోవింద్‌తండా వరకు బీటీ రోడ్డు మంజూరైంది. దానిని గుత్తేదారు పనులు మధ్యలోనే ఆపి వేయటంతో 20 ఏండ్లుగా కంకర తేలిన రహదారిపై రాకపోకలు సాగిస్తూ 10 గ్రామాల ప్రజలు అవస్థలు పడుతున్నారు. అనంతారం నుండి గోవింద్‌తండా వరకు తర్వాత కాలంలో బీటీ అయినా రైల్వే గేట్ నుండి అనంతారం 2



కిలోమీటర్లు మాత్రం బీటీ కాలేదు. దానిపై మంత్రులు, ఎమ్మెల్యే, ఎంపీలు, కలెక్టర్లకు వినతులు ఇచ్చినా స్పందన లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. తమ సమస్యను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. రోడ్డు నిర్మాణానికి స్పష్టమైన హామీ ఇవ్వకుంటే స్థానిక సంస్థల ఎన్నికలను సైతం బహిష్కరిస్తామని గ్రామస్తులు హెచ్చరించారు. ఈకార్యక్రమంలో గ్రామపెద్దలు ఈసం ఐలయ్య, పిట్టల వెంకటేశ్వర్లు, ఆవుల కృష్ణసాగర్, రెడ్డిబోయిన రాంకోటి, ఆవుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# లైసెన్స్ లేని వ్యాపారికి జరిమానా

✧ లైసెన్స్ లేని వ్యాపారులకు పంట అమ్మవద్దు

✧ ఏఎంసీ కార్యదర్శి నరేష్‌కుమార్

**కారేపల్లి, నవంబర్ 29 (జనంసాక్షి) :** లైసెన్స్ లేకుండా వ్యాపారం చేస్తున్న ఖమ్మం వ్యాపారి నుండి మార్కెట్ ఫీజ్‌తో పాటు జరిమానా వసూలు చేసినట్లు ఇల్లందు మార్కెట్ కమిటి కార్యదర్శి నరేష్‌కుమార్ తెలిపారు. ఖమ్మం కి చెందిన కే.వెంకటరమణ అనే వ్యాపారి లైసెన్స్ లేకుండా గ్రామాల్లో ధాన్యం కొనుగోలు చేస్తుండగా పట్టుకున్న మార్కెటింగ్ అధికారులు వ్యాపారి వద్ద నుండి రూ.2800 మార్కెట్ ఫీజు, రూ.10వేల జరిమానా విధించినట్లు తెలిపారు. వ్యాపారులు తప్పనిసరిగా లైసైన్స్ తీసుకోవాలని, లైసెన్స్ లేకుండా వ్యాపారం చేస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు లైసైన్స్ లేని వ్యాపారులకు పంటను అమ్మి మోసపోవద్దని కోరారు. ఈకార్యక్రమంలోమార్కెట్ సిబ్బంది సీహెచ్.లక్ష్మయ్య, జీ.రంజిత్, వై.మధు, ఐ.సందీప్, ఈ. రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం

సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి) : జిల్లా కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘ కార్యాలయంలో డిసెంబర్ 1న సోమవారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు ఆ సంఘం సూర్యాపేట యూనిట్ అధ్యక్ష , కార్యదర్శులు దండ శ్యాంసుందర్ రెడ్డి, సుదగాని నాగేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.శరత్ మ్యాక్సీ విజన్ లేజర్ కంటి హాస్పిటల్, వరంగల్ వారి సౌజన్యంతో ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు.ఈ వైద్య శిబిరంలో భాగంగా వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఈ వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. పెన్షనర్లు,ఆరోగ్యశ్రీ కార్డు కలిగిన వారు, రెగ్యులర్ ప్రభుత్వ ఉద్యోగులు, జర్నలిస్టులు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



# తుంగతుర్తి సర్పంచ్ అభ్యర్థి

## నామినేషన్ కార్యక్రమానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే సంకినేని

**తుంగతుర్తి నవంబర్ 29 (జనంసాక్షి)** తుంగతుర్తి గ్రామపంచాయతీ భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థిగా మల్లెపాక సాయిబాబా మరియు వార్డు సభ్యుల నామినేషన్ కార్యక్రమానికి శనివారం మాజీ శాసనసభ్యులు సంకినేని వెంకటేశ్వరరావు హాజరయ్యారు ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు సంకినేని రవీందర్ రావు , సంకినేని వరుణ్ రావు , బిజెపి మండల అధ్యక్షులు నారాయణదాస్ నాగరాజు తదితరులు హాజరయ్యారు.

# లారీ డ్రైవర్ అప్రమత్తతతో తృటిలో తప్పిన ప్రమాదం

**చందూరు మండలం నవంబర్ 29 (జనంసాక్షి)** చందూరులో కస్తాల %ఇ% రోడ్డు వద్ద లారీ డ్రైవర్ అప్రమత్తతతో తృటిలో తప్పిన ప్రమాదం. ఇక్కడ ప్రతినిత్యం ఐదు నుంచి పది యాక్సిడెంట్లు గానీ రోడ్డుపై జారిపడంగానీ జరుగుతుంది. రాత్రిపూట సర్కిల్లో కరెంటు లైట్లు వెలుతురు లేక రాత్రిపూట కూడా యాక్సిడెంట్లు జరుగుతున్నాయి. దయచేసి ప్రతిరోజు రోడ్లను శుభ్రం చేయించగలరు. రోడ్ల పని జరుగుతున్న క్రమంలో రోడ్డుపై చేరిన ఇసుక మట్టి వల్ల ఏదైనా బండి ఎదురుగా వచ్చినప్పుడు సడన్ బ్రేక్ వేసినప్పుడు స్కిడ్ అవుతున్నవి. కావున ప్రతినిత్యం రోడ్లు శుభ్రం చేయించగలరని మరియు పదిమంది ప్రాణాలను కాపాడగలరని చందూరు మున్సిపల్ కమిషనర్ ను మున్సిపాలిటీ ప్రజలు కోరుతున్నారు.




## ఓ “ఓటరు” నీ టైం వచ్చింది...!

పౌరులు తమ యొక్క ఓటు హక్కుని వినియోగించు కోవడం లేదు. మన ఓటు ఒక్కటే ఫలితాలను మారుస్తుందా అని నిర్లక్ష్యంగా ఉండకూడదు. ఒక్క ఓటు ఫలితాలను తారుమారు చేసిన సంఘటనలు అనేకం చూసాం. మధ్యతరగతి కుటుంబాలు చాలామంది ఓ వింత వలయంలో చిక్కుకొని ఆ పరుగుల జీవితంలో సామాజిక బాధ్యతను మరిచిపోతున్నారు. సురక్షితమైన సమాజాన్ని నిర్మించాలంటే దానికి పునాది ప్రజాస్వామ్యం, ఆ ప్రజాస్వామ్యానికి పునాది ఓటు, ఆ ఓటును విజన్ ఉన్న నాయకుడికి, ఓటు వేసిన ప్రజలపై పెత్తనం చేసే నాయకుడు కాకుండా ప్రజలతో సత్సంబంధాలు కలిగి వారి సలహాలతో గ్రామాన్ని అభివృద్ధి చేసుకునే నాయకుడికి మన ఓటు వేసి గెలిపించుకొని గ్రామాలని అభివృద్ధి చేసుకోవాలి. నేటి యువత చాలామంది ఉద్యోగాల వేటలో పడి నగరాలకు వలస వెళుతున్నారు. సొంతూరి వాటర్ లిస్టులో మన పేరు ఉంటేనే మనం పక్క లోకల్ అయినట్టు, మన గ్రామంతో అనుబంధం ఉన్నట్టు. ఓటు ఉన్న ప్రతి ఒక్క యువత, మేధావులు పల్లెలకు వచ్చి నిజాయితీగల నాయకుడుని గెలిపించి మన గ్రామ అభివృద్ధికి బాటలు వేసుకోవడానికి ఓటు ఒకటే మార్గం. మీ ఓటు పైపైకి గ్రామానికే పరిమితమైనట్టు కనబడుతున్న అది మన రాష్ట్రాన్ని దేశాన్ని ప్రభావితం చేస్తుంది కావున మన ప్రతి ఒక్క ఓటరు తన టైంను ఓటు రూపంలో కచ్చితంగా వినియోగించుకోవాలని పలువురు విద్యావంతులు మేధావులు సూచిస్తున్నారు. విద్యావంతులైన ప్రతి ఒక్క యువత నిరక్షరాశులయిన తమ కుటుంబ సభ్యులకు ఓటుహక్కు యొక్క విలువను వివరించి నోటు కోసం ఆశపడకుండా గ్రామ అభివృద్ధికి పాటుపడే నాయకుడిని ఎన్నుకోవాలని వివరించి గ్రామ అభివృద్ధికి పాటుపడాలని జనంసాక్షి కోరుకుంటుంది.

# పొరపాట్లు లేకుండా విధులు నిర్వహించాలి

## ఎన్నికల సాధారణ పరిశీలకులు రవి నాయక్



సిబ్బంది ఎన్నికల కమిషన్ రూల్స్ పాటిస్తూ బాధ్యతయుతంగా ఖచ్చితమైన సమాచారాన్ని మాత్రమే ఇవ్వాలని అన్నారు.సహాయక వ్యయ పరిశీలకులు ఎన్నికలలో ఎలాంటి అలసత్వం ప్రదర్శించవద్దని,ఏ రోజు నివేదికలు ఆ రోజే పంపించాలని,నివేదికలలో ఎలాంటి తప్పులు లేకుండా ఖచ్చితంగా ఉండాలని చెప్పారు. ఎన్నికల నివేదికల సమర్పణ ఎన్నికల విధుల నిర్వహణలో రాష్ట్ర ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలను తప్పకుండా పాటించాలని అన్నారు.అసిస్టెంట్ ఎక్స్పెండిచర్ అబ్జర్వర్లు మండలానికి ఒక బృందం చొప్పున ఉండాలని పేర్కొన్నారు.సమావేశాలు,మీటింగ్ లలో పిఎస్ సిస్టంతో సహా అన్ని అంశాలను పరిశీలించా లని అన్నారు. ప్రతిది వీడియోగ్రఫీ చేయించా లని అన్నారు.ఎఫ్ఎస్ టి,ఎస్ఎస్ టి బృందాలు తనిఖీల సందర్భంగా పదివేల రూపాయలకు మించి ఆర్టికల్స్ తీసుకువెళ్తున్న, 50 వేలకు నుంచి నగదును తీసుకువెళ్లే వారి వాహనా లను సీజ్ చేయాలని తెలిపారు. సీజ్ అనం తరము సీజ్ చేసినట్లుగా ఎంపీడీవో కార్యాల యంతో పాటు మరొక కాపీని సీజ్ కాబడిన వారికి అప్పగించాలన్నారు.

ఎలాంటి తప్పులు దొర్లకుండ విధులు నిర్వర్తించాలని ఆదేశించా రు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కె.సీతారామారావు, డిపిఓ యాదగిరి, డిఆర్డిఏ పిడి వివి.అప్పారావు,డిసిఓ ప్రవీణ్ కుమార్, జిల్లా ఫారెస్ట్ అధికారి సతీష్, జోనల్ ఆఫీసర్ వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణ అధికారులకు శిక్షణ

**కల్లూరు నవంబర్ 29(జనం సాక్షి)** డిసెంబర్ 17న మూడో విడతలో మండలంలోని 23 గ్రామపంచాయతీలకు స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతున్న సందర్భంగా శనివారం స్థానిక రైతు వేదికలో ఎన్నికల నిర్వహణ అధికారులకు ఇతర ఎన్నికల నిర్వహణ సిబ్బందికి మండలఎంపీడీవో ఎన్నికల అధికారి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో రెండు విడతలుగా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు ఉదయం 9 గంటల నుంచి ఒక బ్యాచ్, మధ్యాహ్నం ఒంటిగంట నుండి మరో బ్యాచ్ కి శిక్షణఇచ్చారు. ఈ శిక్షణ శిబిరంలో మాస్టర్ ట్రైనర్ ఏ జీ సుదర్శన్ ఎన్నికల విధులు పోలింగ్ నిర్వహణ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రశేఖర్, ఎంపీఈఓ పరిమి రాజారావు, మాస్టర్ ట్రైనర్ ఏజీ సుదర్శన్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు, పాల్గొన్నారు. ఇదే సందర్భంలో మండల టీఎస్ యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి విజయకుమార్ , మహిళా అధ్యక్షురాలు సుజాత ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ ఎన్నికలలో విధులు నిర్వహించే అధికారులకు ఇచ్చే పోస్టల్ బ్యాలెట్ లలో స్పష్టిక్ గుర్తు ఇవ్వాలని ఎన్నికల అధికారులకువినతి పత్రం అందజేశారు.



# ఖమ్మం అర్బన్ గ్రామ పరిపాలనా అధికారుల నూతన కార్యవర్గం ఎన్నిక

**అధ్యక్షులుగా నెల్లూరి లవన్ కుమార్.ఉపాధ్యక్షులుగా తూమాటి శైలజ**

**ఖమ్మం , నవంబర్ 29 (జనంసాక్షి):** ఖమ్మం అర్బన్ మండల గ్రామ పరిపాలనా అధికారుల (జీపిఓ) మండల కమిటీ ఖమ్మం జిల్లా, రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో షేక్ నాగుల మీరా, గురు మూర్తి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఖమ్మం అర్బన్ అధ్యక్షులుగా నెల్లూరి లవన్ కుమార్, ఉపాధ్యక్షులుగా తూమాటి శైలజ, ప్రధాన కార్యదర్శి బి వీరన్న, కోశాధికారి గా బ్రహ్మం కార్యవర్గ సభ్యులుగా కొండబాల వెంకటేశ్వరరావు, షేక్ అహ్మద్, బి రాంబాబు, జమల్, అన్వర్, శ్రీలక్ష్మి, శ్రీను, ఉమారాణి, హుస్సేన్ ఎన్నుకోవడం జరిగింది. జిపిఓ నూతన కార్యవర్గ సభ్యులు తాసిల్దార్ సైదులు ని మర్యాదపూర్వకంగా కలిసి నూతన కార్యవర్గ జాబితాను అందజేశారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం అభినందనీయ మని, కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు నెల్లూరి లవన్ కుమార్ మాట్లాడుతూ గత రెండు నెలల క్రితమే గ్రామ పాలన అధి కారులుగా నియమకం పొందామని, మండలంలో గ్రామ పాలన అధికారులు ఎదుర్కొంటున్న సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా నూతన కార్యవర్గ సభ్యులు కలిసి కట్టుగా ఉంటామని పేర్కొన్నారు.







# జోసెఫ్ మృతి సామాజిక ప్రజా ఉద్యమాలకు తీరని లోటు

## సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని

**ఖమ్మం రూరల్, నవంబర్ 29 (జనంసాక్షి):** మాజీ రిటైర్డ్ లెక్చరర్,కేవీపీఎస్ నాయకులు ఇనపనూరి జోసెఫ్(80) మృతి సామాజిక,ప్రజా ఉద్యమాలకు తీరని లోటని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు అన్నారు. మండలంలోని పోలేపల్లి పంచాయతీ పరిధిలోని రాజీవ్ గృహకల్పలో జోసెఫ్ అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మృతి చెందారు.జోసెఫ్ మృతదేహంపై పోతినేని ఎర్ర జెండా కప్పి నివాళులర్పించారు.ఈ సందర్భంగా సుదర్శన్ రావు మాట్లాడారు... ఖమ్మం జిల్లా సామాజిక,ప్రజా ఉద్యమాలలో క్రియాశీలక పాత్ర పోషించి,అభ్యుదయ సాహిత్యాన్ని కొత్త తరానికి చేరవేయడంలో జోసెఫ్ చేసిన కృషి ఎనలేనిదన్నారు.జోసెఫ్ కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు.మృతునికి ఇద్దరు కుమారులు,ఒక కుమార్తె ఉన్నారు.జోసెఫ్ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించిన వారిలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కానూరి హిమబిందు,బండి రమేష్,వై.విక్రమ్,మండల కార్యదర్శి ఉరడీ సుదర్శన్ రెడ్డి,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు,జిల్లా కమిటీ సభ్యులు నంద్ర ప్రసాద్,బండారు రమేష్,నందిపాటి మనోహర్,షేక్ బషీరుద్దీన్,ఎస్.నవీన్ రెడ్డి,బీవీకే ఇంచార్జ్ వై.శ్రీనివాసరావు,రిటైర్డ్ లెక్చరర్ టీ.లక్ష్మినర్సయ్య, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రవీణ్,నాయకులు నందిగామ కృష్ణ,కేవీ. నవీన్,ఆర్. ప్రకాష్,గోపి,బత్తుల లెనిన్,గుమ్మడి నర్సయ్య, బాబురావు, బీబీ,ఉపేందర్,జలేందర్ తదితరులు ఉన్నారు.

# ప్లాస్టిక్ రీసైకిల్ యూనిట్ ను సందర్శించిన ఎంజీయూ విద్యార్థులు

**సూర్యాపేట(జనంసాక్షి):** సూర్యాపేట మున్సిపాలిటీలో అమలవుతున్న ప్లాస్టిక్ రీసైకిల్ యూనిట్, వర్మీ కంపోస్టు తయారీ కేంద్రాన్ని నల్గొండలోని మహాత్మా గాంధీ యూనివర్సిటీ విద్యార్థులు శనివారం జమునగర్, బాలెంలలోని కేంద్రాలను సందర్శించారు.మున్సిపల్ కమిషనర్ హనుమంత రెడ్డి విద్యార్థులకు పట్టణంలో చెత్త సేకరణపై, ప్లాస్టిక్ వ్యర్థాలతో తయారుచేసిన టైల్స్, బ్రిక్స్, ఆక్యు ప్రెషర్ బోర్డులు, వర్మి కంపోస్టు తయారీ విధానాన్ని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్,ఎన్విరానమెంట్ ఇంజనీర్ శివప్రసాద్,ప్రొఫెసర్ నవీన్ రావు, విద్యార్థులు పాల్గొన్నారు.

# టీఎస్ యుటిఎఫ్ జిల్లా కమిటీ విస్తృత సమావేశాలను జయప్రదం చేయండి

**కల్లూరు నవంబర్ 29(జనంసాక్షి)** తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా కమిటీ విస్తృత సమావేశాలు ఆదివారం కల్లూరు పట్టణంలో నిర్వహిస్తున్నామని, ఉపాధ్యాయులు, విద్యాభిమానులు అధిక సంఖ్యలో హాజరై సమావేశాలను జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు షేక్.రంజాన్, పారుపల్లి. నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. శనివారం కల్లూరులో విలేకరు లతో వారు మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ గురించి విస్తృతంగా చర్చించి, భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామని తెలియజేశారు. ఈ సమావేశాలకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆదిమూలం. వెంకట్ ముఖ్య అతిథిగా హాజరౌతారని తెలియజేశారు.

**విస్తృత సమావేశాలకు ముమ్మర ఏర్పాట్లు**

జిల్లా కమిటీ విస్తృత సమావేలను జయప్రదం చేయుట కొరకు కల్లూరు మండల కమిటీ ఆధ్వర్యంలో ముమ్మరంగా పనులను చేపడు తున్నట్లు కల్లూరు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాయల నాగేశ్వరరావు, కొడిశాన విజయకుమార్ తెలియజేశారు. ఉదయం 10గం.లకు స్థానిక నూతన బస్టాండ్ నుండి మార్కెట్ యార్డ్ వరకు వందలాది మంది ఉపా ధ్యాయులతో మహా ప్రదర్శన ఉంటుందని అనంతరం జాతీయ జెండా, ఎస్టిఎఫ్ఐ జెండా, టీఎస్ యుటిఎఫ్ జెండా ఆవిష్కరణ కార్య క్రమం ఉంటుందని అనంతరం అమరవీరు లకు ఘన నివాళులర్పించి సమావేశాలు ఘనంగా ప్రారం భమిస్తామని తెలియజేశారు. ఈ సమావేశాల్లో విద్యారంగం గురించి లోతైన చర్చ జరుగుతుం దని జిల్లా నలుమూలల నుండి యుటిఎఫ్ కార్యకర్తలు, ఉపాధ్యా యులు, వందలాదిగా తరలివస్తారని తెలియ జేశారు. అందుకు తగిన ఏర్పాట్లు గత వారం నుండి చేస్తున్నామని మండల నాయకులు తెలియజేశారు. ఈ కార్య క్రమంలో మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రాయల నాగేశ్వరరావు, విజయకుమార్, సుధీర్ సోమ్లానాయక్, చావ.శ్రీను, కృష్ణ నాయక్, ప్రశాంతి, షమీ, సుజాత, వెంకటయ్య, రాం బాబు, నాగేశ్వరరావు ,నాగూర్ వలి, విజయ లక్ష్మి ,హసీనా బేగం, సీనియర్ నాయకులు వెంకటేశ్వర రెడ్డి ,అప్పారావు, లక్ష్మణ్, మహాలక్ష్మి ,నాగమణి, నిర్మల, రఘు ,సరస్వతి తదితరులు పాల్గొన్నారు.






సూర్యాపేట జిల్లా కేంద్రంలో దీక్షా దివస్ ను శనివారం ఘనంగా నిర్వహించారు.మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి పిలుపుతో బిఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలి వచ్చారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీమాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎంపీలు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.





# డా. బూసిరెడ్డి శంకర్ రెడ్డి ఇండిపెండెంట్ అభ్యర్థులుగా నామినేషన్లు..

## ఇండిపెండెంట్ సర్పంచి అభ్యర్థిగా బానోతు రాజి..

**బూర్గంపహాడ్ నవంబర్ 29 (జనంసాక్షి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం నాగినేని ప్రోలు రెడ్డిపాలెం గ్రామపంచాయతీ ఇండిపెండెంట్ సర్పంచ్ అభ్యర్థిగా బానోతు రాజి, వార్డు అభ్యర్థిగా మద్దబోయిన నాగమణి తదితరులు బూసిరెడ్డి శంకర్ రెడ్డి ఆశీస్సులతో తొలిదశలో జరగబోయే గ్రామపంచాయతీ ఎన్నికలకు నామినేషన్ దాఖలు చేశారు. సర్పంచ్ అభ్యర్థితో పాటు వార్డు సభ్యులుగా గాదే పెద్దిరెడ్డి, మద్దెబోయిన నాగమణి, మిరియాల మంగమ్మ, బానోతు శంకర్, తేజావత్ జ్యోతి, బానోత్ భాస్కర్, భానోత్ గణేష్ లతోపాటు బూసిరెడ్డి శంకర్ రెడ్డి అభ్యర్థులుగా పలువురు గ్రామ వార్డులకు సభ్యులుగా నామినేషన్లు దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో దౌపాటి రామకృష్ణ, దీపంగి రామచందర్, చిలంకూరి భాస్కర్, మారం రామచంద్రారెడ్డి, మదమంచి రాజేష్ తదితరులు ర్యాలీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఆర్డీవోకి వినతిపత్రం అందజేసిన మత్స్య కారులు



**దేవరకొండ నవంబర్ 29(జనంసాక్షి)**
మత్స్య కారుల కుల వృత్తులను భగ్నం కలిగిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని దేవరకొండ పారిశ్రామిక సహకార సంఘం సభ్యులు శనివారం స్థానిక ఆర్డిఓ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. తమ సొసైటీ పరిధిలో ఉన్న నాయనోని కుంటలో కొందరు రజకులు చాప పిల్లలను వదిలారని, వారికి సంబంధం లేని కుంటల వద్ద వచ్చి ఇవి తమ కుంటలు అని దౌర్జన్యం చేస్తున్నారని తెలిపారు. గతంలో కూడా ఈ కుంటలు తమవని, తమ వద్ద అన్ని డాక్యుమెంట్లు ఉన్నాయని చెప్పి సొసైటీకి ఇంతవరకు చూపించలేదని అన్నారు. మత్స్యకారాల కులవృత్తులను భంగం కలిగించకుండా తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార సొసైటీ అధ్యక్షులు కొప్పరి శంకరయ్య, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు రాస మల్ల నాగయ్య, ప్రధాన కార్యదర్శి రెడ్డి శంకర్, జింకల రవి, విజయ్, వెంకటయ్య, జింకల మధు, కొప్పెరి శ్రీను, నీలం వెంకటయ్య, నగేష్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## దీక్షా దివస్ కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు

**రామన్నపేట, నవంబర్ 29 (జనంసాక్షి):**
మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో దీక్షా దివస్ ను శనివారం ఘనంగా నిర్వహించారు. కెసిఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో అనే నినాదంతో కెసిఆర్ తలపెట్టిన దీక్షా దివస్ కార్యక్రమం సందర్భంగా శనివారం పట్టణ కేంద్రంలోని సుభాష్ సెంటర్ వద్ద కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో పేషెంట్లకు అరటి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బందెల రాములు మాజీ ఎంపీటీసీలు సాల్వేర్ అశోక్, వేమవరం సుధీర్ బాబు జిల్లా నాయకులు కన్నెబోయిన బలరాం, బద్దుల రమేష్, ఎస్ కె చాంద్, పట్టణ కార్యదర్శి జాడ సంతోష్ నాయకులు బాలగోని నరసింహ, మిర్యాల మల్లేష్, బొడ్డు అల్లయ్య, సమ్మయ్య, జాల అమరేందర్ రెడ్డి, గోదాస్ ప్రవీణ్, బొలుగుల కృష్ణ, వంగాల యాదయ్య, నల్ల సైదులు, బాసాని రాజు, గట్టు శేఖర్, పెద్దగోని రాజు, వంగాల సాయి తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థులను గెలిపించండి

### సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పారేపల్లి శేఖర్ రావు



**నేరేడుచర్ల (జనంసాక్షి ):**
.డిసెంబర్ 17 వ తేదీన జరుగు గ్రామ పంచాయితీ ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పారేపల్లి శేఖర్ రావు కోరారు. నేరేడుచర్ల మండల కమిటీ సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి జరగాలంటే నీతిగా నిజాయితీగా ప్రజల కోసం పని చేసే అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు. రానున్న పంచాయతీ ఎన్నికల్లో మద్యానికి డబ్బుకు లొంగకుండా నీతిగా నిజాయితీగా ప్రజలకు అందుబాటులో ఉండే సిపిఎం అభ్యర్థులని సర్పంచులుగా, వార్డు మెంబర్లుగా గెలిపించాలని ఎన్నికల్లో యువత కీలక పాత్ర పోషించాలని కుల మతాలకు అతీతంగా పనిచేసే వారిని గెలిపించాలని, బిజెపికి వ్యతిరేకంగా లౌకిక శక్తులను కలుపుకొని ఎన్నికల్లో ముందుకు వెళ్లాలని అన్నారు. నేరేడుచర్ల మండలంలో సిపిఎం పార్టీ బలమైన పార్టీగా ఉండి గతంలో ఎంపీటీసీలుగా సర్పంచులుగా గ్రామాల్లో సిపిఎం అభ్యర్థులు గెలిచి గ్రామ అభివృద్ధికి నిజాయితీగా పనిచేశారని, రానున్న ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థులని గెలిపించాలి అన్నారు. ఈ సమావేశానికి అల్వాల శ్రీధర్ అధ్యక్షత వహించగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొదమగుండ్ల నగేష్, సిపిఎం మండల కార్యదర్శి సిరికొండ శ్రీను, మండల కమిటీ సభ్యులు మర్రి నాగేశ్వరరావు, కట్ట మధు బాబు, బుడిగ ధనుంజయ, సిరికొండ శ్రీను, మచ్చ సోమయ్య, బొప్పని రాణెమ్మ ,పాలకూరి రాములమ్మ, జానకి రాములు, మడుపు దేవయ్య, ఆరే వెంకటయ్య, సైదులు, పాల్గొన్నారు.



## అయ్యప్ప ఆశీసులతో అందరు సుభిక్షంగా ఉండాలి

### ఇఎల్వి ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్

**చౌటుప్పల్ నవంబర్ 29(జనంసాక్షి)**
అయ్యప్ప ఆశీసులతో అందరు సుభిక్షంగా ఉండాలని ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ ఇరుగుదిండ్ల భాస్కర్ అన్నారు. చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో శనివారం ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్ప స్వాములు నిర్వహిస్తున్న నిత్య అన్నదానం కార్యక్రమానికి ఆయన రూ. 50,000/- చెక్కును అందజేశారు. అనంతరం అయ్యప్ప స్వాములు ఇ ఎల్ వి భాస్కర్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ డైరెక్టర్ ఇరగదిండ్ల అశోక్, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేసే అభ్యర్థులను గెలిపించండి

### వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కుంచం వెంకట కృష్ణ



**మునగాల, నవంబర్ 29(జనంసాక్షి):**
రాష్ట్రంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటాలు నిర్వహిస్తున్న సిపిఎం పార్టీ అభ్యర్థులను స్థానిక ఎన్నికలలో గెలిపించాలని వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కుంచం వెంకటకృష్ణ అన్నారు. మండల పరిధిలోని నర్సింహాలగూడెం గ్రామంలోని సిపిఎం పార్టీ అమరవీరుల భవనంలో పార్టీ ముఖ్యులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మునగాల పరగణ ప్రాంతంలో అనేకమంది పేద ప్రజల కోసం ప్రాణాలు త్యాగం చేసిన చరిత్ర ఉంది అన్నారు. అలాంటి చరిత్ర గల మునగాల పరగణలో కమ్యూనిస్ట్ ల అభ్యర్థులను గెలిపించుకుంటే ప్రజా సమస్యలపై నిరంతరం పనిచేస్తారని కొనియాడారు. మతోన్మాద బిజెపిని స్థానిక ఎన్నికలలో ఓడించాలని పిలుపునిచ్చారు. మునగాల పరగాణ ప్రజలంతా సిపిఎం వైపు ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జూలకంటి కొండారెడ్డి, మారం వెంకట్ రెడ్డి, నందిపాటి శేఖర్, గ్రామ సిపిఎం పార్టీ సర్పంచ్ అభ్యర్థి మొగిలిచర్ల సీతారాములు, సోమపంగు గురయ్య, కొప్పుల నారాయణ, ఉబ్బపెల్లి సత్యనారాయణ, సూర్యనారాయణ, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మాస్ లైన్ అభ్యర్థులను గెలిపించండి..

### ప్రజా ఉద్యమాలకు చేయూతను ఇవ్వండి : సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు


గెలిపించాలని రంగారావు పిలుపునిచ్చారు

**ఖమ్మం రూరల్, నవంబర్ 29 (జనంసాక్షి):**
గ్రామ సర్పంచ్ ఎన్నికలలో సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ ప్రజాపంథా పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించి ప్రజా ఉద్యమాలకు చేయూతను ఇవ్వాలని సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ ప్రజా పంథా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు పిలుపునిచ్చారు. శనివారం ఖమ్మం రూరల్ మండల పరిధిలోనిఎం.వెంకటాయపాలెం గ్రామంలో పార్టీ గ్రామ కార్యదర్శి బాల్నె యాదగిరి అధ్యక్షతన జరిగిన ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. విప్లవ పార్టీలు, కమ్యూనిస్టు పార్టీలు బలపరిచిన అభ్యర్థులు ప్రజా ప్రతినిధులుగా గెలిపించడం ద్వారా ప్రజా ఉద్యమాలు బలపడతాయన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేసే అవకాశం ఉంటుందన్నారు. పాలక పార్టీలు ఎన్నికల జిమ్మిక్కులు చేసి ఎలాగైనా గెలవాలనే ఉద్దేశ్యంతో అనేక రకాల ప్రలోబాలకు గురి చేస్తారనిప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ప్రజలను డబ్బు, మద్యం మత్తులో ఉంచి తాము గెలవాలనే కుయుక్తులు పన్నుతారని వాటన్నింటిని ప్రజలు గమనించాలని అన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల సమయంలో ఇచ్చిన 6 గ్యారంటీలను, 420 హామీలను అమలు చేయడంలో విఫలమైందన్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి పార్టీ పాసిస్టు విధానాలను అమలు చేస్తూ మతాన్ని, ప్రజల విశ్వాసాలను అడ్డం పెట్టుకొని ఎన్నికలలో లబ్ధిపొందుతుందన్నారు. కాని నిత్యం ప్రజా సమస్యలపైన ఉద్యమాలు చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉండే మాస్ లైన్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలన్నారు. ఈ సమావేశంలో మాస్ లైన్ జిల్లా కార్యదర్శి గోకినపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు గుర్రం అచ్చయ్య, పాలేరు డివిజన్ కార్యదర్శి బందెల వెంకయ్య, డివిజన్ నాయకులు మలీదు నాగేశ్వరరావు, కుర్రా వెంకన్న, రెంటాల యాదగిరి, వీర్ల వెంకట అప్పారావు, మండల కార్యదర్శి ఎడ్లపల్లి ఉపేందర్, నాయకులు చావా నార్సయ్య, దొండేటి వెంకటయ్య, తాళ్లూరి వెంకటయ్య, రెంటాల రాందాస్, మాజీ సర్పంచ్ మందటి సంధ్యారాణి, శీలం శ్రీనివాస్, తోట పెద్ద అప్పారావు, పుచ్చకాయల శ్రీనివాసరావు, మందటి వెంకటరమణ, మహంకాళి ఉప్పలయ్య, గుడిశెట్టి మాధవరావు, మహంకాళి వెంకన్న, మారుతి అంజయ్య గుడిశెట్టి వసుమతి. తోట సరోజిని తదితరులు పాల్గొన్నారు.

**మాస్ లైన్ అభ్యర్థులుగా**

**గుర్రం అచ్చయ్య, ఇస్లావత్ వీరన్నలై ఎన్నిక**

సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ ఎం. వెంకటాయపాలెం సర్పంచ్ అభ్యర్థిగా గుర్రం అచ్చయ్య, కాసిరాజుగూడెం అభ్యర్థిగా ఇస్లావత్ వీరన్నలను ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరిద్దరని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పోటు %రాశీఅఱశీఎం% పిలుపునిచ్చారు. పార్టీ అభ్యర్థుల గెలుపుకొరకు ప్రతి కార్యకర్త శక్తివంచన లేకుండా కృషి చేయాలని అన్నారు. పార్టీ గౌరవాన్ని కాపాడుకుంటూ పార్టీ సిద్దాంత పార్టీ సిద్ధాంత వెలుగులో పనిచేయాలని అన్నారు. కలిసి వచ్చే పార్టీలతో సర్దుబాటు చేసుకోవాలని అన్నారు.సర్పంచ్ అభ్యర్థులతో పాటు వార్డు సభ్యులను గెలిపించాలని రంగారావు పిలుపునిచ్చారు

**"కాంగ్రెస్ నుండి మాస్లైన్ పార్టీలో భారీ చేరికలు...**

కాసిరాజుగూడెం గ్రామ పంచాయితీ, వాల్యాతండా గ్రామంలోని కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీలో చేరారు. వారందరికి మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు పార్టీ జెండాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో ఇస్లావత్ వీరన్న, ఇస్లావత్ నాగేంద్రబాబు, మహేంద్ర, ఉప్పలయ్య, ఎస్లవత్ ఉదయ్, ధారవత్ ప్రసాద్, ధరవత్ నరేష్, ధారవత్ అరుణకుమార్, ధారవత్ శివాజీ, ధారవత్ వీరేష్, ధారవత్ బాబు చంద్, ధరవత్ వీరన్న, భూక్య రవికుమార్, ధారవత్ రవీంద్ర, ధారవత్ సురేష్, ధరవత్ లగపతి, ధారవత్ రవి, ధారవత్ వీరన్న, ధరవత్ వీరన్న, భుక్య శ్రీను, బుత వీరబాబు, ధారవత్ నవీన్, ధారవత్ నాగేశ్వరరావు, ధరవత్ క్రాంతి కుమార్,తదితరులు వున్నారు

# ఈనెల 30న కల్లూరులో జరిగే టీఎస్‌యుటిఎఫ్

## ఖమ్మం జిల్లా కమిటీ విస్తృత సమావేశాలను విజయవంతం చేయండి : ఖమ్మం జిల్లా కార్యదర్శి షేక్ నాగూర్ వలి



**మధిర, నవంబర్ 29 (జనంసాక్షి):** ప్రభుత్వ జూనియర్ కళాశాల కల్లూరు లోని అమరజీవి కామ్రేడ్ జియావుద్దీన్ గారి ప్రాంగణం నందు ఈనెల 30వ తేదీన జరగనున్న టీఎస్ యుటిఎఫ్ ఖమ్మం జిల్లా కమిటీ విస్తృత సమావేశాలను విజయవంతం చేయాలని టీఎస్‌యుటిఎఫ్ ఖమ్మం జిల్లా కార్యదర్శి షేక్ నాగూర్ వలి, ప్రాంతీయ కార్యాలయం కన్వీనర్ ఏ వినోద్ రావు లు ఉపాధ్యాయులకు పిలుపు నిచ్చారు. స్థానిక తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మధిర డివిజన్ కార్యాలయము నందు శుక్రవారం టీఎస్‌యుటిఎఫ్ మధిర మండల అధ్యక్షులు బండారు నాగరాజు, మండల ప్రధాన కార్యదర్శి ఈ వీరయ్య ల ఆధ్వర్యంలో మండల ఆఫీస్ బేరర్స్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో షేక్ నాగూర్ వలి, ఏ వినోద్ రావు లు మాట్లాడుతూ సంఘ నిర్మాణంలో భాగంగా ఈ నెల 30న కల్లూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు జిల్లా స్థాయి విస్తృత కమిటీ సమావేశాలు జరుగునున్నాయని ఈ సమావేశాలకు ముఖ్య అతిథులుగా టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆదిమూలం వెంకట్ మరియు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు చావ దుర్గా భవానీలు హాజరవుతున్నారని వారు తెలిపారు. ఖమ్మం జిల్లాలోని అన్ని మండలాల నుండి ఉపాధ్యాయులు వందలాదిగా తరలుతున్నారని లిమధిర డివిజన్ నుండి కూడా అత్యధిక సంఖ్యలో ఉపాధ్యాయులు హాజరుకావాలని కోరారు. ఈ సమావేశాలు విద్యారంగ పరిణామాలు, ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారం లక్ష్యంగా కొనసాగనున్నాయని అన్నారు. జిల్లా విస్తృత కమిటీ సమావేశాలు విజయవంతం కావాలని అధిక సంఖ్యలో డివిజన్ ఉపాధ్యాయులు హాజరుకావాలని పిలుపునిచ్చిన వారిలో టీఎస్‌యుటిఎఫ్ మండల కోశాధికారి బి చెన్నయ్య, ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ కన్వీనర్ మల్ల రాజు, లంక నాగేశ్వరరావు, కార్యదర్శులు శ్రీమతి జిబిఎంఎస్ రాణి, డి కవిత, జి విజయలక్ష్మి, షేక్ లాల్ అహ్మద్, వూట్ల కొండలరావు, బొబ్బిళ్ళ పాటి రమేష్, నిమ్మగడ్డ గోపీచంద్ లు ఉన్నారు.

## మహిళ దారుణ హత్య



**చింతపల్లి, నల్లగొండ, నవంబర్ 29 (జనంసాక్షి):** చింతపల్లి మండలం పాలెం తండా కు చెందిన సభావత్ జ్యోతి (38) ఈనెల 25వ తేదీన అక్రమ సంబంధం కలిగి ఉన్న సభాపతి రాజు అనే వ్యక్తితో సాయంత్రం ఏడు గంటల ప్రాంతంలో వ్యవసాయ పొలం వద్ద ఇరువురు గొడవపడ్డారు. ఈ క్రమంలో రాజు జ్యోతిని బండరాయితో తలపై బలంగా కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందింది. ఎవరికి అనుమానం రాకుండా జ్యోతి మృతదేహాన్ని పక్కనే ఉన్న ఓ బావిలో పడేయడం జరిగింది. ఈ క్రమంలో జ్యోతి భర్త శ్రీను ఎంత వెతికినా ఆచూకీ లభ్యం కాకపోవడంతో చింతపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు కొనసాగించిన పోలీసులు శనివారం తండా సమీపంలో ఉన్న బావిలో ఉన్న జ్యోతి మృతదేహాన్ని బయటకి తీసి పోస్టుమార్టం నిమిత్తం తేరకుండా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతదేహాన్ని వెలికి తీసే ఘటనలో దేవరకొండ డిఎస్పి శ్రీనివాసరావు నాంపల్లి సిఐ రాజు చింతపల్లి ఎస్సై రామ్మూర్తి ఉన్నారు.

## సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు పెడితే

# కఠిన చర్యలు తీసుకుంటాం

### ఎస్ఐకే రాజీవ్ రెడ్డి

**కనగల్, నవంబర్ 29 (జనంసాక్షి)**

సోషల్ మీడియా, మాధ్యమాలలో ఇతరులను రెచ్చగొట్టే పోస్టులు గాని, వాళ్ల మనోభావాలను దెబ్బతీసే విషయాలను కానీ పెట్టవద్దని అలాంటి వారిపై ఎన్నికల నిబంధన ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై కే రాజీవ్ రెడ్డి హెచ్చరించారు. శనివారం పత్రిక విలేకరులకు ప్రకటన వెల్లడిస్తూ ప్రతి గ్రామంలో ఏడు రోజులు 24 గంటలు పోలీసుల ని ఘ వ్యవస్థ పనిచేస్తుందని వారికి ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. సామాజిక మాధ్యమాలను సమాజానికి మేలు చేసే విషయాల లో మాత్రమే ఉపయోగించాలన్నారు.

## ఓపెన్ స్కూల్ ప్రవేశాలకై గడువు పొడిగింపు

**కనగల్, నవంబర్ 29 (జనంసాక్షి)**

ఓపెన్ స్కూల్లో ప్రవేశాలకై తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ మరోసారి గడువును డిసెంబర్ 7 వరకు పొడగించినట్లు కనగల్ హై స్కూల్ హెచ్ఎం, ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ సృజనా కుమారి తెలిపారు. ఓపెన్ స్కూల్లో ప్రవేశం పొందేవారు తమ యొక్క ఆధార్ కార్డు, కులం సర్టిఫికెట్, పాసు ఫోటో, బర్త్ సర్టిఫికెట్, స్టడీ కండక్టు పత్రాలను వెంట తీసుకొని పాఠశాల సమన్వయకర్త ఆరూరి జానయ్య ఫోన్ నెంబర్ 944 0991193 నుసంప్రదించాలని తెలియజేశారు.

## వీఎం బంజర్ కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థిగా భూక్యా ప్రసాద్

### స్థానిక నాయకత్వం, ప్రజాబలం ఉన్న ప్రసాద్ కె ఎం ఎల్ ఏ మద్దతు



**పెనుబల్లి, నవంబర్ 29 (జనంసాక్షి):** డిసెంబర్ నెలలోజరగబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో పెనుబల్లి మండలంవిఎం బంజర్ గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా భూక్య ప్రసాదును ఎంఎల్ఏ డాక్టర్ మట్టా రాఘమయి దయానంద్ కరారుచేశారు. విఎం బంజర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, గ్రామ ప్రజలు భూక్య ప్రసాద్ కు పూర్తి మద్దతు ప్రకటించడంతోఎం ఎల్ ఏ రాగమయి ప్రసాద్ పేరును కరారు చేసినట్లు స్థానిక నాయకులు గోగినేని రమేష్, మేకతోట్టి కాంతయ్య, మిట్టపల్లి కిరణ్ కుమార్,వంగా వెంకటేశ్వరావు, ముత్తుం సత్యం,వంగా నిరంజన్ గౌడ్, బాజీనాయక్,పస్తుంబాలకృష్ణ, భూక్యా పుల్లయ్య, బాలు తదితరులు తెలిపారు,భూక్యా ప్రసాద్ తల్లి భూక్య పంతులి సర్పంచ్ గా పని చేశారు. అంతకుముందు ఎంపీటీసీగా గెలిచి పదవి నిర్వహించారు, మూడో పర్యాయం అతని కుమారుడు ప్రసాద్ సర్పంచ్ అభ్యర్థిగా బరిలో నిలుస్తున్నారు, నన్ను నమ్మి నాకు సర్పంచ్ అభ్యర్థిగా ఎంపిక చేసిన ఎం ఎల్ ఏ రాగమయి, గ్రామ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలకు రుణపడి ఉంటానని ఈ సందర్భంగా ప్రసాదు తెలిపాడు,గతంలో మేము చేసిన అభివృద్ధి పనులు, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు, గ్రామ ప్రజలు, కలిసి ఆ పార్టీ అభ్యర్థిగా నన్ను గెలిపిస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తూ, ప్రజలందరికీ అందుబాటులో ఉంటానని ప్రసాద్ తెలిపారు.



## రోడ్డు కు మరమ్మతులు చేయించిన చందూరు పోలీసులు

**చందూరు నవంబర్ 29 (జనంసాక్షి)**

చందూరు మున్సిపల్ కేంద్రంలోని పోలీస్ స్టేషన్, సుబ్రమణ్య దేవాలయం పక్క నుండి సిర్దేపల్లి రోడ్డు వరకు ఉన్న మట్టిరోడు గుంతల మయంగా మారి అధ్వానకారంగా తయారైంది. ఈ రోడ్డు చందూర్ బైపాస్ కు వెళ్లే రహదారి ప్రతిరోజు స్కూల్ బస్సులు అనేక వాహనాలు వెళుతూ ఉంటాయి. సమస్యను గుర్తించిన చందూరు సి.ఐ ఆదిరెడ్డి, ఎస్సై వెంకన్న లు శుక్రవారం ప్రభుత్వ పనులు చేసే కాంట్రాక్టర్లతో మాట్లాడి మట్టి, కంకర తుంపర తెప్పించి గుంతల్లో పోయించి రోడ్డును చదును చేయించారు. విషయం తెలుసుకున్న స్థానికులు, వాహనదారులు చందూరు పోలీసులకు అభినందనలు తెలియజేశారు.

## త్రివేణి లో ఘనంగా ప్రొఫెషనల్ డే

**ఖమ్మం, (జనం సాక్షి):** త్రివేణి పాఠశాలలో తల్లిదండ్రుల వృత్తుల గొప్పతనం తెలియజేయడం కొరకు విద్యార్థిని విద్యార్థులకు ప్రొఫెషనల్ డే నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంను ఉద్దేశించి త్రివేణి పాఠశాలల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ ప్రొఫెషనల్స్ డే జరుపుకోవడం అనేది పిల్లలు తమ పరిసరాల్లోని కమ్యూనిటీ సహాయకుల గురించి తెలుసుకోవడానికి ఒక ఉత్తేజకరమైన మరియు నిజ జీవిత మార్గం. చిన్న పిల్లలను వివిధ వృత్తులకు పరిచయం చేయడం వల్ల కమ్యూనిటీ సహాయకుల ప్రాముఖ్యత మరియు మన దైనందిన జీవితంలో వారు పోషించే ముఖ్యమైన పాత్ర గురించి వారికి అవగాహన కలుగుతుంది అని తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ కమ్యూనిటీ ఎలా పనిచేస్తుందో మరియు కమ్యూనిటీలోని ప్రతి ఒక్కరూ ఎలా ముఖ్యమైన పనిని కలిగి ఉన్నారో పిల్లలకు నేర్పించడానికి ఇది ఒక గొప్ప మార్గం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులు రకరకాల వేషధారణలో వచ్చి అలరించారు. ఈ కార్యక్రమంలో త్రివేణి పాఠశాల సిఆర్ఓ మురళి కృష్ణ గారు వైస్ ప్రిన్సిపల్ ముస్తఫా స్వప్న క్యాంపస్ ఇన్చార్జి చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికలకు టిడిపి సిద్ధం



**దమ్మపేట నవంబర్ 29 (జనం సాక్షి):** త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు టిడిపి పార్టీ బరిలో నిలవనుందని దమ్మపేట మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎండి వలీ పాషా తెలియజేశారు. ఈ క్రమంలో తమతో పాటు కలిసి వచ్చే పార్టీలతో తాము కలవటానికి సిద్ధంగా ఉన్నామని స్థానిక సంస్థల ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ పోటీ చేస్తుందని తెలిపారు. తెలుగుదేశం పార్టీ మండల కార్యాలయంలో దమ్మపేట మండల టీడీపీ అధ్యక్షులు ఎండి వలీపాషా ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి టిడిపి నాయకులు మాట్లాడుతూ గత పాలకులను గద్దె దించడానికి ప్రస్తుత ప్రభుత్వాన్ని ఏర్పాటుకు టిడిపి పార్టీ సహకారంతొ జరిగిందని,ఈ విషయం అందరికీ తెలుసునని కనుక జిల్లా టిడిపి కన్వీనర్ వాసిరెడ్డి రామనాథం ఆదేశంతో తెలుగుదేశం పార్టీ స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేయాలని గ్రామ మండల నాయకత్వం మొత్తం శ్రమించి తమతో కలిసి వచ్చే పార్టీలతో గ్రామ నేతలు ఎవరికి వారు సమన్వయంతో ముందుకు సాగుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో నిలబడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట టీడీపీ మండల అధ్యక్షుడు ఎండి వలీపాషా. పార్టీ కార్యదర్శి పల్లెల గాంధీ,సొసైటీ వైస్ చైర్మన్ కట్టం ఎర్రప్ప,తెలుగు రైతు అధ్యక్షులు గడ్డిపాటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ శ్రీనగర్‌లో ఫుడ్ ఫెస్ట్

**ఖమ్మం, (జనంసాక్షి):**
స్థానిక శ్రీనగర్ కాలనీ స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ స్కూల్ లో మంచి ఆరోగ్యం కొరకు మంచి ఆహారం అని విద్యార్థులచే ఏర్పాటు చేసిన ఫుడ్ స్టాల్స్‌తో కూడిన ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమములో ముఖ్య అతిథిగా డా. కొండా అన్విత పాల్గొని ఫుడ్ ఫెస్ట్‌ను ఘనంగా ప్రారంభించడం జరిగింది. పాఠశాల డైరెక్టర్ కొండా శ్రీధర్ రావు పాల్గొని మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే ఆరోగ్యంపై శ్రద్ధ కలిగి ఉండాలని మంచి ఆహారం తీసుకుని శారీరకంగా, మానసికంగా, ధృఢంగా ఉండాలని జంక్ ఫుడ్స్ దూరం చేస్తూ మనం తీసుకునే ఆహారంలో పండ్లు, కూరగాయలు, నట్స్, చిరుధాన్యాలు, డ్రై ఫ్రూట్స్, గుడ్లు వంటివి ఎక్కువ మోతాదులో తీసుకోవాలని వాటిలోని పోషక పదార్థాలు ధృఢమైన శారీరక నిర్మాణానికి మరియు పెరుగుదలకు తోడ్పడతాయని తెలియజేశారు. విభిన్న ప్రాంతాల ఆహార పదార్థాలను మరియు రకరకాల ఆహార పదార్థాలతో ఇండియా ఫుడ్ కల్చర్ తెలిపేలా ఏర్పాటు చేసిన ఫుడ్ స్టాల్స్ ఎంతో ఆకట్టుకున్నాయని తెలియజేస్తూ స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ స్కూల్ లో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ సామాజిక అవగాహన కల్పించుటకు వారి ఆలోచనలను వికసింప జేయటానికి మరెన్నో వినూత్న కార్యక్రమాలు ఏర్పాటుచేస్తున్నామంటూ ఫుడ్ ఫెస్ట్‌లో పాల్గొన్న



విద్యార్థులను అభినందించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న డా. కొండా అన్విత మాట్లాడుతూ మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుంది అధిక పోషకాలు కలిగిన ఆహారం తీసుకోవటం వలన వ్యాధి నిరోధక శక్తి పెరిగి వ్యాధులు రాకుండా ఉండటమే కాకుండా మంచి శారీరక నిర్మాణం మరియు పెరుగుదల ఉంటాయని తెలియజేస్తూ విద్యార్థి దశలోనే ఆరోగ్య సూత్రాలను పాటించాలని అనారోగ్యకరమైన, హానికరమైన ప్యాకెట్ ఫుడ్ మరియు జంక్ ఫుడ్‌లను దూరం చేయాలని తెలియజేశారు. విద్యార్థుల ఫుడ్ స్టాల్స్‌లోని ఆహార పదార్థాలను వీక్షించి వారికున్న అవగాహనను అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కొండా కృష్ణవేణి మాట్లాడుతూ ఫుడ్ ఫెస్టివల్స్ వంటి కార్యక్రమాల వలన విద్యార్థులకు భారతీయ ఆహార సంస్కృతి తెలియడమే కాకుండా మంచి ఆహారంపై శ్రద్ధ పెట్టేలా చేస్తుందని తెలియజేస్తూ అందరిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పి.వి.ఆర్.మురళీమోహన్, అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

# కొనుగోలు కేంద్రాల్లో ఇబ్బందులు ఎదురైతే క్యూఆర్ కోడ్ ద్వారా ఫిర్యాదు చేయండి

### సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్

**కల్లూరు నవంబర్ 29 (జనంసాక్షి)**
ప్రభుత్వపరంగా సొసైటీలు, డీసీఎంఎస్., ఐకెపి మెప్మా ఆధ్వర్యంలో రైతుల సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన.పంటల కొనుగోలు కేంద్రాల్లో ఇబ్బందులు ఎదురైన, నిర్వాకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ అక్రమాలకు పాల్పడుతుంటే వెంటనే క్యూఆర్ కోడ్ ద్వారా ఫిర్యాదు చేస్తే నేరుగా తన దృష్టికి వస్తుందని సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ తెలిపారు. కల్లూరు సబ్ కలెక్టర్ డివిజనల్ కార్యాలయంలో రైతులకు ఉపయోగకరంగా ఉండేందుకు క్యూ ఆర్ కోడ్ ఏర్పాటు చేసినట్టు పేర్కొన్నారు.. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు ఉన్నా స్మార్ట్‌ఫోన్ ద్వారా క్యు ఆర్ కోడ్ను స్కాన్ చేసి మీ సమస్య అందులో నమోదు చేసి పంపితే సరిపోతుంద్నారు. ఇది ప్రతి రైతుకి ఉపయోగకరంగా ఉంటుందని, రైతులు దీనిపై అవగాహన పెంచుకోవాలని ఆయన కోరారు.




# 700 సర్వే నెంబర్లు ఉన్న భూమిని లేఔట్ చేసి ఇల్లు లేని పేదలకు పంపిణీ చేయాలి

### సిపిఐ ఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ

**భువనగిరి, నవంబర్ 29 (జనంసాక్షి)**
భువనగిరి పట్టణంలో 700 సర్వే నెంబర్లు ఉన్న 20 ఎకరాల సీలింగ్ భూమిని లేఅవుట్ చేసి ఇండ్లు లేని వారికి భూమిని పంపిణీ చేయాలని సిపిఐఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆర్డీవో ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నాలో రాష్ట్ర కమిటీ సభ్యురాలు భట్టుపల్లి అనురాధ పాల్గొని మాట్లాడుతూ 700 సర్వే నెంబర్లు 2005 లో పట్టా సర్టిఫికెట్లు ఇచ్చిన 107 మంది లబ్ధిదారులకు నేటికీ తలం కేటాయించలేదని మూడు నెలల క్రితం లబ్ధిదారులతో ఇల్లు లేని నిరుపేదలతో కలిసి గుడిసెలు వేయడం జరిగిందని ని ఆ సందర్భంగా ఆర్డీవో చర్చలకు పిలిచి భూమిని సర్వే చేయించి నెల రోజులలో పంపిణీ చేయిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని అన్నారు. సిపిఎం పోరాట ఫలితంగా భూమిని సర్వే చేయించి హద్దురాలు వేయించడం జరిగిందని ఇప్పుడు తక్షణమే భూమిని లేఅవుట్ చేసి పట్టా సర్టిఫికెట్లు ఉన్నవారికి అర్హులైన నిరుపేదలకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని అలాగే ఇందిరమ్మ పథకం ద్వారా ఇంటి నిర్మాణం చేపట్టి ఇవ్వాలని డి ఏ ఓ రాధ మేడమ్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. లేఅవుట్ చేయని పక్షంలో అర్హులైన వారితో కలిసి లేఅవుట్ చేసి అక్కడే గుడిసెలు వేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ మాట్లాడుతూ భూమిని సర్వే చేయించి నెల రోజులు గడుస్తున్న నేటికీ లేఅవుట్ చేయలేదని భువనగిరి పట్టణంలో ఎంతోమంది ఇల్లు లేని నిరుపేదలు ఉన్నారని తక్షణమే లేఅవుట్ చేసి భూమి ఇవ్వాలని అన్నాడు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బందెల ఎల్లయ్య, పట్టణ కమిటీ సభ్యులు వల్దాస్ అంజయ్య, దండు గిరి, కొత్త లక్ష్మయ్య, గుడిసె వాసుల పోరాట సంఘం నాయకులు పిట్టల శేఖర్, దొడ్డి శంకర్, ఇక్కుర్తి కళావతి, కన్నబోయిన అరుణ, నార కళమ్మ నారకలమ్మ, దేశపాక సుజాత, కన్నబోయిన కృష్ణవేణి, రంగాపురం స్రవంతి, సుజాత, బేగం, దస్తగిరి ఖాన్, నల్లవెల్లి కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.




# గ్రామపంచాయతీ ఎన్నికల్లో సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించండి

### సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగారపు పాండు



**హుజూర్ నగర్, నవంబర్ 29 (జనంసాక్షి):** గ్రామపంచాయతీ ఎన్నికల్లో ప్రజా సమస్యల పట్ల అంకితభావంతో పనిచేసే సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగారపు పాండు అన్నారు. శనివారం హుజూర్ నగర్ పట్టణంలోని అమరవీరుల స్మారక భవనంలో మండల కమిటీ సమావేశంలో నాగారపు పాండు పాల్గొని మాట్లాడుతూ ప్రజల కోసం ప్రజా సమస్యల కోసం నిరంతరం అందుబాటులో ఉండే సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించడం ద్వారా ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం కల్పించిన వారు అవుతారని అన్నారు. ఇండ్లు, ఇండస్థలాలు, రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర, బోనస్ చెల్లించాలని, వ్యవసాయ సీజన్లో రైతులకు కావలసిన ఎరువులన్నీ సొసైటీల ద్వారా అందుబాటులో ఉంచి విపత్తులు ఏర్పడినప్పుడు నష్టపోయినటువంటి రైతులకు నష్టపరిహారం చెల్లించాలని, గ్రామాలలో ప్రజల మధ్య ఐక్యభావం ఏర్పడాలని గ్రామాల అభివృద్ధి జరగాలన్నారు. నిరంతరం పోరాటం చేసే సిపిఎం పార్టీ అభ్యర్థులను ఆదరించాలని ప్రజలను కోరారు. ఉపాధి హామీ ఉన్న ప్రతివారికి సంవత్సరానికి 200 రోజులు పని కల్పించాలని, రోజువారి కూలి 700 రూపాయలు ఇవ్వాలని, ప్రతి గ్రామంలో ప్రభుత్వ వైద్యశాలలు, పశువుల వైద్యశాలలు ప్రజలకు అందుబాటులో ఉంచాలన్నారు. వాతావరణం పరిస్థితులకు అధిక వర్షాలకు పంటలు నష్టాలు వాటిల్లినప్పుడు రైతులకు రైతు భరోసా కల్పించే పంటల భీమా పథకాన్ని ప్రభుత్వమే భీమా చెల్లించి నష్టపోయిన సమయంలో సాగులో ఉన్న రైతులకు వెంటనే అందేటట్లు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి బ్రహ్మం, మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్, మండల కమిటీ సభ్యులు తంగెళ్ల వెంకట చంద్ర, పిన్నపరెడ్డి వెంకటరెడ్డి, చందాల బిక్షం, షేక్ .ఖాసిం, సిద్దుల వెంకటయ్య, ఎల్లంశెట్టి. వీరస్వామి, మాదూరి నరసింహ చారి తదితరులు పాల్గొన్నారు.



# కెసిఆర్ దీక్ష దివాస్ కు తరలి వెళ్లిన బిఆర్ఎస్ శ్రేణులు

**మధిర, నవంబర్ 26 (జనంసాక్షి):**
హైదరాబాదులో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తలపెట్టిన దీక్షా దివాస్కు స్థానిక టిఆర్ఎస్ శ్రేణులు శనివారం తరలి వెళ్లారు.

మాజీ జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ మధిర నియోజకవర్గం ఇన్చార్జి లింగాల కమల్ రాజు గ మాట్లాడుతూ కేసీఆర్ చచ్చుడు తెలంగాణ వచ్చుడు అనే నినాదంతో కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్ష చేసి తెలంగాణ తెచ్చిన తొలి తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ అని ఇది తెలంగాణ చరిత్రలో అద్భుతమైన ఘట్టమని ఇది కేసీఆర్ చారిత్రాత్మక విజయమని కెసిఆర్ దీక్ష చేయకపోతే తెలంగాణ వచ్చేది కాదని అని కొనిఆడారు నేటికీ దీక్ష చేసి 16 సంవత్సరాలు పూర్తయినది ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మధిర టిఆర్ఎస్ పార్టీ టౌన్ సెక్రెటరీ అరిగే శ్రీనివాసరావు మాజీ శివాలయం కమిటీ చైర్మన్ వంకాయలపాటి నాగేశ్వరరావు వై వి అప్పారావు భువనగిరి నారాయణ కపిల్వాయి జగన్ నంబూరు శ్రీనివాసరావు ఆళ్ల నాగబాబు వేల్పుల శివ రమేష్ నీలం రమేష్ బాబు సీతారామయ్య అబ్దుల్ కురేష్ చక్రధర్ చీదిరాల రాంబాబు కొండ తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు బొడ్డు శ్రావణి నాగరాజుగౌడ్

**మునుగోడు నవంబర్29(జనంసాక్షి):**
మునుగోడు మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా మాజీ ఇండిపెండెంట్ ఎంపీటీసీ బొడ్డు శ్రావణి నాగరాజుగౌడ్ రిటర్నింగ్ అధికారికి శనివారం రోజున నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు.



# పోచంపల్లికి అదనపు బస్సుల సహా సబర్బన్ సర్వీసులు ఇవ్వాలంటూ ఆర్టీసీ ఎండీకి వినతి



**భూదాన్ పోచంపల్లి, నవంబర్ 29 (జనం సాక్షి):**
హైదరాబాద్ నుండి భూదాన్ పోచంపల్లి వరకు సిటీ సబర్బన్ బస్సులను నడపాలని, అదనపు బస్సులు కేటాయించాలంటూ ఆర్టీసీ ఎండీ వై. నాగిరెడ్డిని కాంగ్రెస్ పార్టీ నాయకులు వినతిపత్రం ద్వారా కోరారు. శనివారం హైదరాబాద్‌లో ఎండీని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పర్యాటక గ్రామంగా పేరుగాంచిన పోచంపల్లికి ప్రస్తుతం బస్సుల కొరత తీవ్రమైందని, పర్యాటకులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వెంటనే అదనపు బస్సులు, సబర్బన్ సర్వీసులు అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరం ఉందని సూచించారు. వినతిపత్రాన్ని స్వీకరించిన ఆర్టీసీ ఎండీ వై. నాగిరెడ్డి సానుకూలంగా స్పందించినట్లు నాయకులు తెలిపారు. పోచంపల్లి రూట్లలో అదనపు బస్సులు, అవసరమైన సౌకర్యాలను కల్పించే దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తడక రమేష్, బిజిలి కుమార్, సీత కృష్ణ, భారత గిరి వాసు, తడక విష్ణుదాస్, కడవేరు వెంకటేశం, పెండం పాండురంగం, గుండు ఉప్పలయ్య, సీత జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# సత్తయ్య మృతి బాధాకరం : ఎమ్మెల్యే బాలు నాయక్



**దేవరకొండ, నవంబర్ 29(జనంసాక్షి)**
దేవరకొండ మండల పరిధిలోని తాటికొల్ గ్రామానికి చెందిన హను మంతు సత్తయ్య మృతి బాధాకరమని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు, శనివారం హనుమంతు సత్తయ్య మృతి చెందిన విషయాన్ని తెలుసుకొని తాటికొల్ లో ఆయన స్వగృహానికి ఎమ్మెల్యే చేరుకొని ఆయన భౌతిక గాయానికి పూలమాల లు వేసి నివాళులు అర్పించారు, అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి కాంగ్రెస్ పార్టీ సత్తయ్య కుటుంబా నికి అండగా ఉం టుందని తెలిపారు. కార్యక్రమం లో నల్గొండ పార్లమెంట్ కో-ఆర్డినేటర్ ఎం ఏ సిరాజ్ ఖాన్, మాజీ జెడ్పిటిసి మారు పాక అరుణ సురేష్ గౌడ్, తిప్పర్తి రుప్మా రెడ్డి, హనుమంతు వెంకటేష్ గౌడ్, ఆవిరి నేని గోపాలరావు, వైయస్ కరుణాకర్, చలమల విజయ్, జూలూరు రేణు గౌడ్, హనుమంతు సైదులు,జాజుల వెంకటయ్య, జూలూరు అంజి, తదితరులు పాల్గొన్నారు,

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి 3న మహాధర్నా



**చండూరు నవంబర్ 29 (జనంసాక్షి)**
జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం తీవ్రమైన నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ టియుడబ్ల్యూజే ఆధ్వర్యంలో డిసెంబర్ 3న హైదరాబాదులో జరిగే మహా ధర్నాకు జర్నలిస్టులు అధిక సంఖ్యలో తరలిరావాలని ఆ సంఘం ప్రింట్ మీడియా మునుగోడు నియోజకవర్గ అధ్యక్షుడు రాపోలు ప్రభాకర్ శనివారం ఓ ప్రకటనలో పిలుపునిచ్చారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో గత 12 సంవత్సరాల కాలంలో అత్యంత నిరాధరణకు గురైన వర్గం జర్నలిస్టులదే అనడంలో ఎంత మాత్రం సందేహం లేదన్నారు. తెలంగాణ ఉద్యమంలో కీలక భూమిక పోషించిన జర్నలిస్టుల జీవితాలు గత పుష్కరకాలంలో ఏ మాత్రం మెరుగుపడలేదన్నారు. నూతన పాలసీని రూపొందించి అక్రిడేషన్లు జారీ చేయడం,ఆరోగ్య భద్రత కల్పించడం, ఇళ్ల స్థలాలు మంజూరు చేయడం, వృత్తి కమిటీలను పునరుద్ధరించడం వంటి కనీస సౌకర్యాలు కల్పనలో ప్రభుత్వం అలసత్వం ప్రదర్శిస్తుందని పేర్కొన్నారు. న్యాయమైన డిమాండ్లపై ప్రభుత్వం మీద ఒత్తిడి తేవడానికి చేపట్టిన ఈ ఆందోళన కార్యక్రమంలో జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

# దీక్షా దివస్ అంటే తెలంగాణకు స్వాతంత్ర్యం తెచ్చిన రోజు

## మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి



**భువనగిరి నవంబర్ 29 (జనంసాక్షి)**
భువనగిరి జిల్లా కేంద్రంలో నిర్వహించిన దీక్షా దివస్ వేడుకల్లో మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్‌రరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నవంబర్ 29 దీక్ష దివస్ మనందరికీ స్వాతంత్ర్యం తెచ్చిన రోజు అని తెలిపారు. దేశానికి ఆగస్టు 15 ఎలాగో, మనకు నవంబర్ 29 అలాగేనన్నారు. కేసీఆర్ చావు నోట్లో తలపెట్టి, మొక్కవోని పట్టుదలతో దీక్ష చేసి, ఢిల్లీ మెడలు వంచిన రోజనరి పేర్కొన్నారు. కేసీఆర్ దీక్ష చేసిన 11 రోజులు ఒక్కోక్షణం ఒక్కో భయంతో గడిపామని.. తమ నేతకు ఏమైనా అయితే తెలంగాణ ఎటు పోతుందో అని కన్నీరు పెట్టామన్నారు.

# స్వాగ్ మెన్స్ వేర్ వార్షికోత్సవంలో ఇ ఎల్ వి భాస్కర్



**చౌటుప్పల్ నవంబర్ 29 (జనంసాక్షి)**
ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ ఇరుగుదిండ్ల భాస్కర్ పట్టణ కేంద్రంలోని స్వాగ్ మెన్స్ వేర్ షాపు వార్షికోత్సవంలో శనివారం అయన పాల్గొన్నారు. షాపులోని వస్త్రాల నాణ్యతను, కొత్త ఫ్యాషన్ ట్రెండ్‌లను పరిశీలించారు. తన వెంట ఉన్న సుమారు 50 మంది సహచరులు, అభిమానులకు వస్త్రాలను కొనిపించారు.

# స్వయం ఉపాధి కల్పన కోసం కృషి చేస్తా

## ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్



**చౌటుప్పల్ నవంబర్ 29 (జనంసాక్షి)**
యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు కోసం కృషి చేస్తానని ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ ఇరుగుదిండ్ల భాస్కర్ అన్నారు. మునుగోడు కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్.సి.ఎం ఆర్గానిక్ స్టోర్ ను శనివారం ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని, సేంద్రియ ఉత్పత్తులు వినియోగించడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని సూచించారు. అనంతరం గుడాపూర్ గ్రామంలో మహిళా సంఘాల సభ్యులతో మాట్లాడారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇ ఎల్ వి ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.


# వారం రోజుల్లోనే రూ.1324 పెరిగిన బంగారం ధర..!



బంగారం ధరలు అంతకంతకే పెరిగిపోతున్నాయి. గడిచిన వారం రోజుల్లో 24 క్యారట్స్ 10 గ్రాముల బంగారం ధర ఏకంగా రూ.1324 పెరిగింది. దాంతో ఇవాళ 10 గ్రాముల 24 క్యారట్ బంగారం రేటు రూ.1,26,666కి చేరింది. సోమవారం మార్కెట్ ముగిసే సమయానికి రూ.1,25,342 గా ఉన్న బంగారం ధర, శనివారం మార్కెట్ ముగిసే సమయానికి రూ.1,26,666కి పెరిగింది.

## రామకృష్ణాపురం గ్రామ పంచాయతీ ఎన్నికల్లో

# రసవత్తర




**చింతకాని, నవంబర్ 29 (జనంసాక్షి)**

చింతకాని మండల పరిధిలోని రామకృష్ణాపురం గ్రామపంచాయతీ ఎన్నికలు రాజకీయంగా ఉత్కంఠభరిత దశకు చేరాయి. అధికార కాంగ్రెస్ – ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు వ్యూహాత్మక ఎత్తుగడలను అమలు చేస్తుండడంతో గ్రామ రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. సర్పంచ్ స్థానం నుంచి వార్డుల వరకు పోటి రసవత్తరంగా మారింది. సర్పంచ్ పదవికి గట్టి పోటీ ు ఒకే వర్గానికి చెందిన ఇద్దరు ప్రధాన అభ్యర్థులు ఈసారి సర్పంచ్ పదవి జనరల్ మహిళలకు రిజర్వ్ కావడంతో పోటీ తీవ్రత అధికమైంది.గత కాంగ్రెస్ నాయకుడు గాదె రామారావు భార్య గాదె నాగలక్ష్మిను కాంగ్రెస్ పార్టీ బరిలోకి దించింది. ఈసారి ఏ విధంగానైనా విజయాన్ని సాధించాలని కాంగ్రెస్ శ్రేణులు కట్టుదిట్టంగా పనిచేస్తున్నాయి.ఇక బీఆర్ఎస్ తరపున పిన్నెల్లి శ్రీను భార్య పిన్నెల్లి లలితను సర్పంచ్ అభ్యర్థిగా ముందుకు తెచ్చారు. ఒకే సామాజిక వర్గానికి చెందిన గాదె నాగలక్ష్మి – పిన్నెల్లి లలిత పోటీ సర్పంచ్ స్థానం హాట్‌సీట్‌గా మారడానికి కారణమైంది. అయితే శనివారం నామినేషన్ల సమయంలో అనూహ్య పరిణామం చోటు చేసుకుంది. బీఆర్ఎస్ నాయకుడు కురుగుంట్ల రవీంద్ర రెడ్డి తల్లి కురుకుంట్ల సుభద్రమ్మ కూడా పార్టీ తరపున నామినేషన్ దాఖలు చేశారు. ఆమె భర్త కురుగుంట్ల సైదా రెడ్డి గతంలో రామకృష్ణాపురం సర్పంచ్‌గా పనిచేశారు. ఒక వేళా కురుకుంట్ల సుభద్రమ్మ బరిలో ఉంచితే, పిన్నెల్లి లలిత ఉపసంహరించు కునే అవకాశం ఉంది. అలాంటప్పుడు కురుకుంట్ల సుభద్రమ్మ, గాదె నాగలక్ష్మి మధ్య పోటీ మరింత తీవ్రమయ్యే అవకాశం ఉందని ఇరు వర్గాలకు గ్రామంలో సమాన మద్దతు కనిపిస్తుంది. కాంగ్రెస్ పార్టీ నుండి గాదె నాగలక్ష్మి గెలిచినా బీఆర్ఎస్ తరఫున ఎవరు గెలిచినా స్వల్ప వ్యవధిలోనే గెలుపు ఓటములు ఉంటాయి అని గ్రామంలో గ్రామంలో చర్చ జరుగుతోంది

వార్డుల వారీగా పోటీ – వేడెక్కుతున్న ఎన్నికలు

గ్రామంలోని 12 వార్డులన్నింటిలోనూ రాజకీయ పోటీ ఉధృతంగా ఉంది. ముఖ్యంగా అనేక ప్రాంతాల్లో ఒకే సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థులు రెండు పార్టీలకు ప్రాతి నిధ్యం వహించడం స్థానిక రాజకీయాలను ఉత్కంఠగా మార్చింది.

2వ వార్డ్ బీఆర్ఎస్: తమ్మిశెట్టి సౌజన్య

కాంగ్రెస్: బత్తుల ఇందు

ఒకే వర్గానికి చెందిన అభ్యర్థులు కావడంతో ఇక్కడ పోటీ హెూరాహెూరీగా కొనసాగుతోంది.

4వ వార్డ్ కాంగ్రెస్–సిపిఐ మద్దతు: పగిడిపల్లి రామారావు

బీఆర్ఎస్: పగిడిపల్లి వసంతరావు

ఇక్కడ కూడా ఒకే వర్గానికి చెందిన ఇద్దరు అభ్యర్థులు పోటీలో ఉండటం ఆసక్తి పెంచుతోంది.

7వ వార్డ్ : కాంగ్రెస్%–%టిడిపి మద్దతు: శీలం బలరాం

బీఆర్ఎస్: పోతురాజు యాదగిరి పోటీ చివరి దశ వరకు ఉత్కంఠగా కొనసాగుతుందని భావిస్తున్నారు.

9వ వార్డ్ ు కీలక వార్డు

సర్పంచ్ గెలుపు–ఓటమికి ఈ వార్డ్ ఓట్లే పెద్ద పర్యవసానాలు కలిగిస్తాయని స్థానికులు అంచనా వేస్తున్నారు.

బీఆర్ఎస్: కొక్కిరేణి సీత కాంగ్రెస్: గండారపు రాధ

ఇక్కడ గట్టి పోరు నెలకొంది.

అత్యంత సమస్యాత్మక గ్రామం – పోలీసుల ప్రత్యేక పర్యవేక్షణ

రామకృష్ణాపురం గత ఎన్నికల్లో ఉద్రిక్తతలు చోటుచేసుకున్న గ్రామంగా గుర్తింపు పొందడంతో, ఈసారి పోలీసులు పూర్తిగా అలర్ట్‌లో ఉన్నారు. ఎన్నికల సమయంలో శాంతి భద్రతల కోసం ప్రత్యేక బలగాలను మోహరించడానికి ఏర్పాట్లు చేశారు. శనివారం నామినేషన్ ప్రక్రియను ఐపీఎస్ అధికారి వసుంధర యాదవ్ ప్రత్యక్షంగా పర్యవేక్షించడంతో కార్యక్రమం ప్రశాంతంగా సాగింది.ఎవరికి ప్రజలు తీర్పు ఇస్తారు? ు ఓట్ల పెట్టెలే తేల్చాల్సిన సమీకరణం సర్పంచ్ పదవి నుంచి ప్రతి వార్డ్ వరకు గట్టి పోటీ నెలకొనడంతో రామకృష్ణాపురం రాజకీయంగా ఉత్కంఠభరిత దశలోకి వెళ్లింది. అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీలు శక్తివంచన లేకుండా ప్రచారాన్ని వేగవంతం చేస్తున్నాయి.ప్రజలు ఎవరిని ఆశీర్వదిస్తారు? ఎవరి వ్యూహాలు ఫలిస్తాయి? ఎవరు గ్రామాభివృద్ధి పగ్గాలు చేపడతారు? ఈ ప్రశ్నలకు సమాధానం ఓట్ల పెట్టెలు తెరిచిన తర్వాతే వెలుగులోకి రానుంది.



## కూతురు పుట్టినరోజు సందర్భంగా స్కూల్‌కు చార్జింగ్ లైట్లు బహుమతిగా అందజేసిన బిల్ కలెక్టర్

**హాలియా, నవంబర్ 29 జనంసాక్షి:**

హాలియా మున్సిపాలిటీ బిల్ కలెక్టర్ బల్మూరి శ్రీశైలం గౌడ్ తన కూతురు పుట్టినరోజును ప్రత్యేకంగా జరుపుకున్నారు. తన కూతురు చదువు కొనసాగిస్తున్న లిమహాత్మా జ్యోతిబా బాలికల గురుకుల పాఠశాల (9వ తరగతి) కు ఆమె పుట్టినరోజు సందర్భంగా కంపెనీ చార్జింగ్ లైట్లను బహుమతిగా అందజేశారు.ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ మేడమ్ బహుమతులను స్వీకరిస్తూ మాట్లాడుతూపిల్లల పుట్టినరోజు సందర్భంగా కేకులు, చాక్లెట్లు పంచడం ఆరోగ్య సమస్యలకు దారితీస్తోంది. అదే డబ్బును స్కూల్‌కు అవసరమైన పరికరాల కొనుగోలుకు వినియోగిస్తే పిల్లలకూ, పాఠశాలకు కూడా మంచి ఉపయోగం కలుగుతుంది. ప్రతిరోజూ ఆ బహుమతి కనిపిస్తూ విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తుంది అని సూచించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



"దీక్షా దివస్" సందర్భంగా నాగార్జునసాగర్ నియోజకవర్గ బిఆర్ఎస్ శ్రేణులతో కలిసి హాలియా పట్టణ కేంద్రంలోని తెలంగాణా తల్లి విగ్రహానికి పూల మాల వేసి, తెలంగాణ బాపు కేసీఆర్ గారి చిత్రపటానికి పాలాభిషేకం చేసి అనంతరం అమరవీరుల స్తూపం వద్ద అమరవీరులకు నివాళులు అర్పించిన లినాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ – రాష్ట్ర మాజీ ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్ నాయక్ .

హాలియా జనంసాక్షి

## భక్తి శ్రద్ధలతో హనుమాన్ మహా గాయత్రి హెూమం

**కొండమల్లేపల్లి, నవంబర్ 29 (జనంసాక్షి):**

కొండమల్లేపల్లి మండల పరిధిలోని పెండ్లిపాకల గ్రామంలో ఆంజనేయ స్వామి దేవాలయంలో శనివారం ఆలయ ప్రధాన అర్చకుడు గణేష్ శర్మ ఆధ్వర్యంలో మద్దిమడుగు పీఠాధిపతి కేతావత్ జయరాం గురుస్వా పర్యవేక్షణలో ఆధ్వర్యంలో నవగ్రహపూజ, ఆంజనేయ స్వామి వారికి అభిషేకం, శ్రీ హనుమాన్ గాయత్రీ హెూమం, మహా పడిపూజ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్సీ ఎస్టీ కమిషన్ మెంబర్ నేనావత్ రాంబాబు నాయక్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వడ్త్య రమేష్ నాయక్, మాజీ ఎంపిపి మేకల శ్రీనివాస్ యాదవ్ లు పాల్గొని ఆంజనేయ స్వామి పూజా కార్యక్రమాలను తిలకించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దైవచింత లతో మానసిక ప్రశాంతత కలుగుతుందని



ఆంజనేయ స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు రాయప్రోలు మురళి శర్మ, గురు స్వాములు మహేశ్వరం శివయ్యచారి, బత్తుల పరమేష్, భూతరాజు ఆంజనేయులు, బోయిని కృష్ణయ్య, పాక అనిల్ కుమార్, బోయిని శేఖర్, నేతాళ్ళ యాదయ్య, నేతాళ్ళ వెంకట్ నర్సు, కొర్ర బాలకృష్ణ, భక్తులు, హనుమాన్ దీక్ష స్వాములు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## దివ్యభాల విద్యాలయం ఘనంగా కలర్స్ డే వేడుకలు ప్రిన్సిపాల్ సౌజన్య

**భువనగిరి రూరల్,నవంబర్ 29(జనంసాక్షి)**

భువనగిరి మండలం అనాజిపురం గ్రామ పరిధిలో గల దివ్యభాల విద్యాలయం ఇంగ్లీష్ మీడియం లో కలర్స్ డే ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ఫౌండర్ కాటరాజులు ముఖ్యఅతిథిగా హాజరై కలర్స్ గురించిన ప్రాధాన్యత వివరించారు. విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు కూడా హాజరై వివిధ ఆటల్లో పాల్గొని విజేతలుగా నిలవడం జరిగింది.గెలుపొందిన విద్యార్థుల తల్లిదండ్రులకు బహుమతుల ప్రధానం తో పాటు మొక్కలను ఇవ్వడం జరిగింది.వారితో పాటు పాఠశాల కరస్పాండెంట్ కాట చిన్నప్ప మరియు ప్రిన్సిపాల్ సౌజన్య ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు.